విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

గురువారం 30 జనవరి, 2025.

4 పేజీలు



ఎమ్మెల్యేను కలిసిన గుడ్లూరు ఆర్యవైశ్య సంఘం

విశాలాంధ్ర-గుడ్లూరు: కందుకూరులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసిన గుడ్లూరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు అమరా మాల్యాద్రి,ఉపాధ్యక్షుడు ఎయిర్టెల్ చిన్న, సెక్రటరీ ఇన్నమూరి గరటయ్య అలాగే గుడ్లూరు మండల బిజెపి ఇన్నమూరి ప్రమీల సుధాకర్ ఎమ్మెల్యే కలిసి శాలువా కప్పి సత్కరించారు ఆ తదుపరి ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం మరియు ఎమ్మెల్యే అభినందన సభ గురించి చర్చించారు త్వరలో తేదీ ప్రకటిస్తామని తెలియజేశారు.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

వచ్చేనెల 5 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్
మార్చి 1వ తేదీ నుంచి ఇంటర్ సాధారణ పరీక్షలు
పరీక్షా కేంద్రాల్లో అన్ని భద్రతా చర్యలు
జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్‌రావు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్‌రావు సూచించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని డిఆర్‌వో చాంబర్‌లో ఇంటర్ పరీక్షలపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు మాట్లాడుతూ జిల్లాలో ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ఇంటర్ ఒకేషనల్, 10వ తేదీ నుంచి ఇంటర్ జనరల్ ప్రాక్టీకల్స్ ఫిబ్రవరి 20వ తేదీ వరకు జరుగుతాయన్నారు. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ సాధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్‌బోర్డు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రధానంగా పరీక్షల సమయంలో పరీక్షాకేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రథమచికిత్స కేంద్రాలను ఏర్పాటుచేయాలని డిఎంఅండ్‌హెచ్‌వోకు సూచించారు. పరీక్షా పత్రాలను జిల్లా కంట్రోల్ రూం నుంచి సెంటర్లకు పటిష్ట భద్రత

టిడ్కో ప్రాంగణంలో హెల్ప్‌డెస్క్

సచివాలయం, ఆసుపత్రుల ఏర్పాట్లు: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక 54వవీధి దీపాల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించండి డివిజన్ వెంకటేశ్వరపురం, మసీదు సెంటర్, లక్ష్మీ స్ట్రీట్ ప్రాంతాలలో పర్యటించి, జనార్దన్ రెడ్డి కాలనీ టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాన్ని కమిషనర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాలలో మౌలిక వసతులను మెరుగుపరచడంతోపాటు సచివాలయ ఏర్పాటు, హెల్ప్ డెస్క్, అర్బన్ హెల్త్ సెంటర్ ఆసుపత్రులను కూడా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. స్థానిక సచివాలయాన్ని టిడ్కో ప్రాంగణంలోకి మార్చేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. వెంకటేశ్వరపురం గృహ సముదాయాల ప్రాంగణంలో హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని నూతనంగా ఏర్పాటు చేసి లబ్ధిదారులకు సంబంధించిన సమాచారాన్ని, ఇతర వివరాలను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గృహ సముదాయాల ప్రాంగణంలో నిరుపయోగంగా ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించి అవసరమైన అన్ని వైద్య సేవలను అక్కడే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. డివిజన్ పరిధిలో వీధి కుక్కల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక పాత మున్సిపల్ ఆఫీస్ హెడ్ వాటర్ వర్క్స్ కార్యాలయం లోని స్టోర్ లోని విద్యుత్ విధి దీపాలను కమిషనర్ పరిశీలించారు. నెల్లూరు నగరపాలక

2లో

ప్రాక్టికల్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న

కళాశాలపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అఖిల భారత విద్యార్థి సమాఖ్య నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఆర్ఐఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న కార్పొరేట్, ప్రవేట్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల వద్ద నుండి ప్రాక్టికల్ ఫీజులు పేరుతో వందలాది వేలాది రూపాయలను వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. కట్టని పక్షంలో ప్రాక్టికల్స్ లో ఫెయిల్ చేస్తామని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీసీ కి 700 రూపాయలు బైపిసికి 1400 రూపాయలు ఇప్పటికే విద్యార్థుల వద్ద నుండి వసూలు చేశారని ఆ డబ్బులు తిరిగి విద్యార్థులకు చెల్లించాలని లేనిపక్షంలో ఆ కళాశాల ఎదుట ధర్నాలకు దిగుతామని ఆయన ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల యాజమాన్యాలకి హెచ్చరికలు

2

కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో

వైద్యం వికటించి మహిళ మృతి

ప్రాణాలు కాపాడాలని ప్రాధేయపడిన రోగి బంధువులు పట్టించుకోని వైద్యులు
ఇంజక్షన్ వికటించడంతో నిండు ప్రాణాలు బలి
వైద్యుల నిర్లక్ష్యం వల్ల మా భార్య చనిపోయిందంటూ కన్నీటి పర్యంతమైన భర్త
శవ పంచనామా చేయకుండానే బాధితులను పంపించిన వైద్య సిబ్బంది

విశాలాంధ్ర- కావలి: కావలి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైంది. నైట్ డ్యూటీ చేసే వైద్యుడు విధుల్లో లేకపోవడంతో నర్సే ఇంజక్షన్ చేయటంతో వికటించి ప్రాణాలు కోల్పోయింది. ప్రశ్నించేవారు ఎవరు లేకపోవడంతో మూడో కంటికి తెలియకుండా సాక్షాన్ని మాయం చేయాలని ప్రభుత్వ వైద్యులు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రయత్నించడం దారుణం.. శవ పంచనామా చేయకుండానే మృతదేహాన్ని వారి బంధువులతో గుట్టు చప్పుడు కాకుండా పంపించడంతో అనుమానాలకు తావిస్తుంది.. ఈ ఈ గోరం బుధవారం కావలి ప్రభుత్వ ఆసుపత్రులు చోటుచేసుకుంది. మృతురాలు భర్త చెప్పిన వివరాల మేరకు కావలి నియోజక వర్గం బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలోని కొత్త కడపాలెం మత్స్యకార కుటుంబానికి చెందిన కాటంగారి మస్తానయ్య భార్య కాటంగారి తిరుపతమ్మ (53) ఆరోగ్యం బాగాలేక వైద్యం చేపించుకోవడం కోసం మంగళవారం సాయంత్రం కావలి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చారు. ఆసుపత్రికి రాగానే ఓపి రాసుకొని వైద్య సేవలు అందించారు. కాలుకు గాయం కావడంతో ఆసుపత్రికి వచ్చారు. నైట్ డ్యూటీ చేసే వైద్యుడు లేకపోవడంతో సిబ్బంది తిరుపతమ్మకు సెలైన్ కట్టి వెళ్లిపోయారు. అక్కడి నుంచి సిబ్బంది ఎవరు కూడా ఆమె దగ్గరకు వచ్చి ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోలేదు. ఆమె భర్త ఎన్నిసార్లు చెబుతున్న హాస్పిటల్ సిబ్బంది పెడ చెవిన పెట్టేరే తప్ప ఆమెకు వైద్య సేవలు అందించలేదు. చాలాసేపు రోగి భర్త వాదించడంతో సిబ్బంది వచ్చి సీరియస్ గా ఉంది నెల్లూరు వెళ్ళండని ఉచిత సలహా ఇచ్చారు. ఈ టైంలో మేము నెల్లూరుకు ఎలా వెళ్తాం అమ్మ రేపు ఉదయాన్నే వెళ్తామని, ప్రస్తుతం ఆమెకు వైద్యం చేయండి అని గగ్గోలు పెట్టాడు. అయినా వైద్యులు ఆయన గోడును పట్టించుకోలేదు. నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. బుధవారం ఉదయం భార్య తిరుపతమ్మ నొప్పులతో బాధపడుతుంటే నర్స్ దగ్గరకు వచ్చి మా భార్యకు వైద్యం చేయండని బ్రతిమలాడేడు. నర్సు వచ్చి తిరుపతమ్మకు తిరుపతమ్మకు ఇంజక్షన్ చేసి వెళ్లిపోయింది. అర్ధ గంట తర్వాత ఇంజక్షన్ వికటించడంతో ఆమె మరణించింది. తిరుపతమ్మ మృతి చెందడానికి వైద్యులే కారణమని మృతిరాలు భర్త బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్పిటల్ వైద్యులు నిర్లక్ష్య వైద్యం వలనే మా భార్య చనిపోయిందని బోరుణ వినిపించారు. గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ ఏరియా వైద్యులు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి మూడో కంటికి తెలియకుండా సాక్షాన్ని చేయాలని, శవ పంచనామా చేయకుండా మృతదేహాన్ని బంధువులతో ఇంటికి పంపించి వేశారు. ఈ విధంగా చీకటి ఒప్పందం చేసుకుని కనుమరుగు చేసే ప్రయత్నం చేయటంతో కావలి పట్టణంలో పెద్ద దుమారం చోటుచేసుకుంది.

నిజాన్ని కనుమరుగు చేసే ప్రయత్నం చేసిన హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు

తిరుపతమ్మ మృతి చెందడంతో ఈ విషయం బయటకు వస్తే హాస్పిటల్ పోరువు పోవటమే కాకుండా , వైద్యుల నిర్లక్ష్యం బయటపడద్దని హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు నిజాన్ని అనగదొక్కే ప్రయత్నం చేయటం విమర్శలకు తావిస్తుంది. మీడియాను మేనేజ్మెంట్ చేసి మృతదేహాన్ని శవ పంచనామా చేయకుండా ఇంటికి పంపించేయడంతో పట్నంలో వైద్యుల నిర్లక్ష్యంపై వస్తున్న అరోపణలకు బలం చేకూరుతున్నాయి. పేరుకే 100 పడకల ఆసుపత్రి కానీ అక్కడ పేదలకు సరైన వైద్యం అందక ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని సర్వత్ర విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. ఇప్పటికైనా ఇప్పటికైనా ఇప్పటికైనా జిల్లా వైద్య ఉన్నతాధికారులు స్పందించి కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో జరిగిన ఘోరంపై విచారణ చేపట్టి నిర్లక్ష్యంగా వైద్యం చేసిన వైద్యులకు శాఖపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కావలి నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

('మొదటి పేజీ తరువాయి) మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ అడిషనల్ కమిషనర్‌కు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా, కుర్చీలు, ఫ్యాన్లు మొదలైన మౌలిక వసతులు సమకూర్చుకోవాలని, అన్ని పరీక్షా కేంద్రాలను ముందుగా పర్యవేక్షించాలని ఆర్ఐవోకు సూచించారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులకు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. అవసరమైన చోట ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటుచేయాలన్నారు. ఇంటర్ ప్రాక్టికల్స్, సాధారణ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు.తొలుత ఆర్ఐవో శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో 141 సెంటర్లలో ఇంటర్ ప్రాక్టికల్స్, 79 సెంటర్లలో ఇంటర్ సాధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 25782 మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు 54200 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఆయన చెప్పారు. ఇంటర్ పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే విద్యార్థులు కాల్ సెంటర్ నెంబరు 0861-2320312లో సంప్రదించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ వై.ఒ.నందన్, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, డిఇవో బాలాజీరావు, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం, ఆసుపత్రుల ఏర్పాట్లు: కమిషనర్

(మొదటి పేజీ తరువాయి) పరిధిలోని అన్ని డివిజన్లలో విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలను అమర్చి వాటి నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. రహంతు జానీ, హౌసింగ్,ప్లానింగ్,వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాలపై చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా కళాశాలలో ఉదయం 7 గంటల నుండి రాత్రి8 గంటల వరకు తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రాథమిక హక్కులను హరింప చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా జిల్లా ఆర్ఐఓ పట్టించుకోకపోవడం చాలాబాధాకరమైన విషయం అని ఆయన తెలిపారు. విద్యా సంవత్సరం ముగియకముందే ముందస్తు అడ్మిషన్ల పేరుతో కార్పొరేట్ ప్రైవేటు కళాశాల వారు విద్యార్థుల పాఠశాలల చుట్టూ వారి ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ విద్యార్థులను వారి వారి కళాశాలలో చేర్పుకునేందుకు విద్యార్థులను వారి తల్లిదండ్రులకు ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. కార్పొరేట్, ప్రవేట్ కళాశాలకు రెడ్ కార్పెట్ పరిచినట్లు జిల్లా ఆర్ఐఓ వ్యవహరించడాన్ని తాము ఖండిస్తున్నామని వారు తెలిపారు. విద్యార్థి సంఘాలు అనేక దఫాలుగా ఆర్ ఐ ఓ కార్యాలయంలో కార్పొరేట్ కాలేజీలు చేస్తున్న మోసాలపై వినతి పత్రాలు ఇచ్చిన వాటి మీద స్పందించక పోవడాన్ని ఆర్ఐఓచేతకాని పరిపాలనకు ఇది నిదర్శనంగా మేము భావిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు పవన్ కిషోర్, నగర అధ్యక్ష కార్యదర్శులు హనీష్,శివం నగం'నాయకులు శరన్, సుధీర్,సిద్ధు,మౌళి, సోహెల్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓలకు ఎతి ఆర్‌డబ్ల్యూఎస్, ఈఓ ఆర్డిలకు,

పంచాయతీ కార్యదర్శులకు వెబెక్స్ సమావేశం

విశాలాంధ్ర–రాపూరు: రాపూరు లోని మండల పరిషత్ కార్యాలయంలో వెబెక్స్ సమావేశం నిర్వహించడం జరిగిందని రాపూరు మండల అభి వృద్ధి అధికారిణి భవాని తెలియజె సారు.ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ జిల్లా పంచాయతీ అధికారి,జిల్లా పరిషత్ సిఈఓ, ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ ఈ, జిల్లా లోని ఎంపిడిఓ లకు,ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ ఈ లకు,ఈ ఓ పిఆర్డి లకు పంచా యతీ కార్యదర్శులకు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు వెబెక్స్ సి మా వేశం నిర్వహించి.ఎస్ డబ్ల్యూ పిసిషేడ్‌లో నిర్మాణం,పి ఆర్ 1అప్లికే షన్,మల విసర్జ రహిత గ్రామాలుగా తీర్చి దిద్దాలని మరియు స్వామిత్వ సర్వే మిగిలి ఉన్న పంచాయతీ లలో నిర్వహించాలని వెబెక్స్ ద్వారా తెలియ జెయడం జరిగిందని ఎంపిడిఓ భవాని తెలియజెసారు.

మనుబోలు రోడ్డు భద్రత మాసోత్సవాలు

విశాలాంధ్ర–మనుబోలు: రోడ్డు భద్రతా మాసోత్సవాలులో భాగంగా ఎస్సై రాకేష్ సిబ్బంది, బుధవారం గ్రామ సచివాలయ మహిళా పోలీస్, మను బోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, హాస్పిటల్ సిబ్బంది, అందరూ కలసి హెల్మెట్స్ పై అవగాహన మరియు ఆక్సిడెంట్ జరిగిన వెనువెంటనే గాయపడిన వ్యక్తికి సహాయ సహకారాలు అందించు వ్యక్తి యొక్క విధులు వారికి గల చట్టపరమైన రక్షణ, ప్రభుత్వం తరపున ప్రోత్సాహం వివిధ విషయాలగురించి అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవిచంద్ర ,తిరుపాల్, రైటర్ శ్రీనివాసులు, సిబ్బంది: మాధవరావు, తిరుపాలు ,శ్రీనివాసులు, రమేష్, శివ పాల్గొన్నారు.

ఉదయగిరి బ్రిడ్జికి పూర్వ వైభవం

విశాలాంధ్ర -కావలి: అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కావలి ఎమ్మెల్యే ఉదయగిరి బ్రిడ్జి మీద గుంతలు పడితే పూడ్చలేకపోయారు గత పాలకులుఎన్నో ధర్నాలు, ఎన్నో ఉద్యమాలు.. చివరకు దివ్యాంగులు సొంత నిధులతో గుంతలు పూడ్చిన వైనం నిజమైన ప్రజా సేవకుడికి....ప్రజల ఓటుతో పదవులు పొందిన ఓ ప్రజా స్వాహకునికి మధ్య స్పష్టమైన విభజన రేఖ కావలి–ఉదయగిరి రైల్వే ఆకాశ వంతెన 2019 మొదలు 2023 మే నెల వరకు కాంక్రీటు ఫలకాల మధ్య గోతులను సరిచేయక వాహన దారుల ఖర్మకు వదిలేసిన నాటి పాలకులు. ప్రజలే మట్టి, మశానంతో వాటిని పూడ్చుకునేంతగా... ఆలోగా కాళ్ళు, చేతులు విరిగి క్షతగాత్రులైన వారెందరో ఎన్నికల్లో జనం చేత జేగంట మ్రోగించి మొదలు మరో వ్యాపకమన్నది లేకుండా ప్రజల కోసం...ప్రజల్లో వుంటూ...ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పరితపిస్తున్న నాయ కులు ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి బ్రిడ్జి గతుకుల సమస్యన్నది లేకుండా చేసేందుకోసం ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాలతో శాశ్వత ప్రాతిపదికన అధికారులు మరమ్మత్తులు చేపట్టారు.

అపరిశుభ్రంగా ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలు

విశాలాంధ్ర– రాపూరు: ప్రభుత్వ అధికారులు ప్రజలకు తమ ఇళ్ళు, పరిసరాలు పరిశుభ్రంగా వుంచు కోవాలని చెపుతుం టారు. కాని అందుకు భిన్నంగా మండల విద్యావనరుల కేంద్రం చుట్టు అపరిశుభ్ర వాతవరణం నెలకొంది.కార్యాలయం చుట్టూ ఏటు చూసిన చెత్త ,చెదారం పేరుకు పోవడమే కాకుండా,మద్యం బాటిళ్ళు దర్శనమిస్తు న్నాయి. తమ పరిసరాలను పరిశుభ్రంగా వుంచు కోవలసిని కనీస భాద్యత సంబంధిత అధికారులకు లేదా? తమ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోని ఆ అధికారులు ప్రజలకు పాఠశాల పిల్లలకు పరిశుభ్రత గురించి చెప్పడం ఏమిటో!

హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణం చేయండి

విశాలాంధ్ర–ముత్తుకూరు: ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లలో ప్రయాణం చేసేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాల్సిన అవసరం ఉందని అందువల్ల సురక్షితంగా ప్రయాణం చేయవచ్చని కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ తెలిపారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా స్థానిక మత్స్య కళాశాల, కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం, బ్రేక్ ఇన్స్పెక్టర్ లు సంయుక్తంగా మత్స్య కళాశాల నుండి ముత్తుకూరు బస్టాండ్ సెంటర్ వర్క్ నినాదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు భద్రత చర్యలు చేపట్టాలన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి, మత్స్య కళాశాల ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యన్, ఫిషరీస్ యూనివర్సిటీ ఆఫీసర్ మాధవన్, వెహికల్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ రఘునాధ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, మత్స్య కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్, మసకళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలాంటి పత్రాలు లేని వాహనాలు పోలీసులు స్వాధీనం

విశాలాంధ్ర– కందు కూరు రూరల్: కందుకూరు పట్టణంలో గల కేసరిగుంట కాలనీలో కందుకూరు డిఎస్పి సిహెచ్‌వి బాలసు బ్రమణ్యం పర్యవేక్షణలో ఇద్దరు సిఐలు, ఐదు మంది ఎస్సైలు మరియు 55 మంది పోలీస్ సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కందుకూరు డిఎస్పి మాట్లాడుతూ ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సరైనటు వంటి ఆధార పత్రాలు లేని 37 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు మరోసారి వాటి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని అదేవిధంగా తరచు ఇలాంటి కార్డెన్ అండ్ సెర్చ్ ఇతర ప్రాంతాల్లో కూడా నిర్వహించి ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఈ ఈ ఆపరేషన్లు కందుకూరు సిఐ కే. వెంకటేశ్వరరావు , గుడ్లూరు సిఐ మంగారావు కందుకూరు సబ్ డివిజన్ లోని ఎస్సైలు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

కావలి వాసి విక్టర్‌కు గౌరవ డాక్టరేట్

విశాలాంధ్ర -కావలి: బుధవారం విశాఖ పట్టణము లోని క్రైస్ట్ చర్చి నందు 24 వ నేషనల్ ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్ సమావేశం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో నిబ్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ మార్టిన్ కాట్రగడ్డ 'నిబ్ 'యొక్క విశిష్టత మరియు వారు చేస్తున్న కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి వాసి బట్టేపాటి గిద్యోన్ విక్టర్ "త్రి డైమ్యాన్షనల్ ఆఫ్ మ్యాన్" అను అంశంపై రీసెర్చ్ చేసినందులకు గాను అంతర్జాతీయ ద్యాప్స్ ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ వారు అందించిన గౌరవ డాక్టరేట్ తో సత్కరించారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర– గుడ్లూరు: మండలంలోని చేమిడిదిపాడు, పొట్లూరు రైతు సేవా కేంద్రాల పరిధి లోని గ్రామాలు ఐనటు వంటి స్వర్నాజీ పురం మరియు పాజర్ల గ్రామాలలో మండల వ్యవ సాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమములో నాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు పి .స్వర్ణ, జి .వెంకట్రావ్ , ఏఎంసి కందుకూరు నుండి వేంకటేశ్వర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

జవహర్ భారతి కళాశాలలో అథ్లెటిక్ మీట్

విశాలాంధ్ర -కావలి: 2024-2025 విద్యా సంవత్సరానికిగాను యాన్యువల్ అథ్లెటిక్ మీట్ పోటీలు ఈరోజు ఉదయం 9.00 గంటల నుండి డా. డి.ఆర్. క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల క్రీడాకారులు, జవహర్ భారతి జూనియర్ కళాశాల క్రీడాకారులు, జవహర్ భారతి నర్సింగ్ కళాశాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వోదయ రెక్టర్ దొడ్ల వినయ కుమార్ రెడ్డి పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి జయాపజయాలు ముఖ్యం కాదని, పాల్గొనడం, ఆడటం ముఖ్యమని తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ వి. సుధాకర్ రెడ్డి ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జవహర్ భారతి కళాశాల క్రీడలకు పుట్టినిల్లు అని క్రీడలలో రాణించడానికి కావలసిన సదుపాయాలు ప్రోత్సాహకాలు మనకు ఉన్నాయని తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులలో శారీరక పటుత్వం వస్తుందని, తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, మనోధైర్యం ఏర్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ భారతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. శామ్యూల్ రాజ్ జవహర్ భారతి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్తేర్ బ్యులా, జవహర్ భారతి డిగ్రీ కళాశాల స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డా.ఆర్. మాల్యాద్రి ఇంకా అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో డా. పి. ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో జయప్రదంగా జరిగాయి.

ఉచిత పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర:–కొండాపురం: రాష్ట్ర ప్రభుత్వం –పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో "ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని" .. మక్కెన వారి పాలెం, గొట్టి గుండాలగ్రామం లో నిర్వహించారు..ఈ కార్యక్రమంలో దూడలకు, పెద్ద పశు వులకు, నట్టల మందులు త్రాపుట ఉచితంగా మందులు పంపిణీ చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సెంట్రల్ టెలికం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ శ్రీమతి తాటికొండ అనూష, పశు వైద్యాధికారి ఎం మధు, వెటర్నరీ లైఫ్ స్టాక్ అధికారి వైయస్ శేషాద్రి, పశుసంవర్ధక సహాయకులు ఎం విజయ్, నరసింహ, ఈ శ్రీనివాసులు, ఎస్ శ్రీనివాసులు, బి ఖ్యాతి, గోపాల్ మిత్ర ఎన్ సంతోష్ కుమార్ పాడి రైతులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర - మనుబోలు:మనుబోలు మండలం లింగారెడ్డి పల్లెలో పశు ఆరోగ్య శిబిరం విజయవంతమైనది. రాష్ట్ర ప్రభుత్వం పశువర్ధన్ పశుసంవర్ధక శాఖ ప్రతిష్టాత్మకంగా ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని పశువైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ షరీఫ్ తెలిపారు. ఈ శిబిరాలను రైతుల ఉపయోగించుకోవాలని పశువులకు ఉచిత వైద్య పరీక్షలు మందుల సరఫరాతో గ్రామస్థాయిలో నిర్వహిస్తున్నామని అన్నారు.బుధవారం మనుబోలు మండలం, వీరంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లింగారెడ్డిపల్లి నందు పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. పశు ఆరోగ్య నిర్వహణకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించి, పశు వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి వ్యాధి నిరోధక టీకాలతో జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు వీరంపల్లి పశువైద్య అధికారి తెలిపారు. కార్యక్రమంలో శ్రీ దండు శ్రీనివాసులు రెడ్డి లింగారెడ్డిపల్లి గ్రామ రైతులు, పశు వైద్య సిబ్బంది పవన్, సుధాకర,కల్యాణి, మస్తానయ్య పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అమ్మకు గౌరవం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులోని పాఠశాలలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీని యర్ సిటిజన్ రేవూరు నరస మ్మని ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు కేబీవీ ప్రసాద్, యమున, అంగ న్వాడి ఉపాధ్యాయురాలు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వెంకటరెడ్డి పల్లి గ్రామంలో పోలం పిలుస్తుంది

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలం వెంకటరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రోజు మండల వ్యవసాయశాఖ అధికారి ప్రతాప్ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం వరి ఎక్కువ మోతాదులో సాగు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో పంట నమోదు 94% పూర్తి అయిందని పంట నమోదు చేసుకొని రైతులు ఎవరైనా ఉన్నట్లయితే రైతు సేవా కేంద్రాలలో పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాలవలన పంట జరిగితే ఇన్సూరెన్స్ క్లైమ్ చేసుకోవచ్చుఅని తెలిపారు. వరి పంటలో అధిక మొత్తంలో యూరియా వాడటం వలన అగ్గి తెగులు వస్తుందని యూరియాతో పాటు పొటాష్ కూడా కలిపి తక్కువ మోతాదులో వేసుకోవాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ నరేష్ కుమార్, రామకృష్ణ మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

రబీ సీజన్‌లో వేసిన పంటలకు పంట నమోదు చేసుకోండి: ఏఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని నేకునాం పురం మరియు సింగంనేపల్లి గ్రామంలో మండల వ్యవసాయాధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయశాఖ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ మాట్లాడుతూ రైతులు అందరూ గ్రామ రైతు సేవా కేంద్రాలలో సంబంధిత గ్రామ వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులు ద్వారా రబీ సీజన్లో వేసిన అన్ని పంటలకు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని కోరారు. శనగలో మొదలు కుళ్ళు , వేరు కుళ్ళు తెలుగు ఉన్నదని, దీని నివారణకు తెగుళ్ళు సోకిన పొలాల్లో పంట మార్పిడి (జొన్న, సజ్జ, కొర్ర)చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు అసిస్టెంట్ వినయ నేకునాంపురం గ్రామ వ్యవసాయ సహాయకులు వై . ప్రభా గ్రామ రైతులు పాల్గొన్నారు.

చామదల సచివాలయ అధికారుల తీరుపై నిరసన

పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలంటే పక్షపాతం ఎందుకు?.

విశాలాంధ్ర-జలదంకి: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేస్తామని చెబుతుంటే, జలదంకి మండలంలోని చామదల గ్రామంలో అధికారులు పాలకులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పేదలకు ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తున్నారని సిపిఐ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు ఆందోళన ప్రయత్నం చేశారు. చామదల సచివాలయం ఎదుట అరుంధతియపాలెం వాసులతో కలిసి బుధవారం నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే సచివాలయ సిబ్బంది ఈ కాలనీవాసుల నుంచి ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మాణం కోసం ఇచ్చే అర్జీలను తీసుకోకుండా తిప్పుకుంటున్నారు. ఆన్లైన్లో నమోదు చేసి వారికి రసీదు ఇవ్వాల్సి ఉండగా ఇక్కడ పాలకుల తీరుతో ఆ కాలనీవాసులకు ఇబ్బందులు వచ్చాయి. ఈ విషయాన్ని బలిజేపల్లి దృష్టికి తీసుకురాగా ఆయన చామదల గ్రామంలో పర్యటించారు. అరుంధతియ పాలెం వాసులతో కలిసి ఇళ్ల స్థలాల కోసం నమోదు చేయించేందుకు గ్రామ సచివాలయానికి వెళ్లారు. అక్కడ సిబ్బంది లేకపోగా, ఉన్న ఒక్కరు ఇద్దరు సిబ్బంది కూడా సమాధానం చెప్పకపోవడంతో ఈ విషయాన్ని జలదంకి ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. అర్జీలు తీసుకుంటామని మధ్యాహ్నం నుంచి వచ్చి సచివాలయంలో ఇవ్వమంటూ ఎంపీడీవో బలిజేపల్లికి సూచించారు. కాలనీవాసులంతా ఎంపీడీవో హామీతో ఇళ్లకు తిరిగి మధ్యాహ్నం సచివాలయం దగ్గరకు వెళ్ళగా అర్జీలు తీసుకోక పోగా, సమాధానం చెప్పేవారే ఎంపీడీవోకి విషయాన్ని తెలియజేయాలని ఫోన్ చేస్తే, కనీసం ఫోన్ రిసీవ్ చేసుకోకపోవడంతో కాలనీవాసులతో కలిసి బలిజేపల్లి సచివాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బలిజేపల్లి మాట్లాడుతూ ఓపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ లు అర్హులైన నిరుపేదలందరికీ పార్టీలకు కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తామని చెబుతుంటే, ఇక్కడ పరిస్థితి భిన్నంగా ఉందని ఆరోపించారు. నిరుపేదలకు న్యాయం జరిగేంతవరకు, ఇళ్ల స్థలాలు ఇల్లు మంజూరయ్యేంతవరకు సిపిఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ విషయంపై గురువారం కూడా నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

విద్యార్థికి ట్రై సైకిల్ వితరణ చేసిన ఉపాధ్యాయులు

సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: వలేటివారిపాలెం మండలం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల తూర్పు పోలనేని పాలెం నందు నాలుగో తరగతి చదువుతున్నటువంటి బొగ్గవరపు నాగ వెంకట భవ్య శ్రీ విభిన్న ప్రతిభావంతురాలుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నలదలపూరు పాఠశాల లో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు బి. మాధవరావు, గణిత ఉపాధ్యాయులు కే. సుధాకర్ రావు,ఆంగ్ల ఉపాధ్యాయుడు టీఎస్ఆర్ మూర్తి, సైన్సు ఉపాధ్యాయులు కె .గిరిబాబు, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు ఎస్ .రమేష్ అందరూ కలిసి 6000 రూపాయల విలువచేసే ఒక ట్రై సైకిల్ను పాప తల్లిదండ్రులు బొగ్గవరపు వెంకటేశ్వర్లు- అలివేలమ్మలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శామ్యూల్ సమక్షంలో దాతలు అందజేశారు. దాతలకు పాప తల్లిదండ్రులు,మరియు పాఠశాల సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది గోపాల్, సుబ్బారావు ,సతీష్ మరియు జనార్ధనలు పాల్గొన్నారు.

మహా కుంభమేళాలో తొక్కిసలాట దురదృష్టకరం

: బిజెపి జిల్లా నేత బోలా

విశాలాంధ్ర -మనుబోలు: ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో 20 మంది భక్తులు దుర్మరణం పాలయ్యారని దురదృష్టకరమైన ఘటన అని జిల్లా బిజెపి నేత బోలా శీను తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మీడియాతో మాట్లాడుతూ మౌని అమావాస్య సందర్భంగా పుణ్య స్నానాలు ఆచరించాలని కోట్ల మంది వచ్చిన క్రమంలో తొక్కిసలాట చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. మన తెలుగు రాష్ట్రాల నుంచి మహా కుంభమేళాకు వెళ్ళేవారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ప్రభుత్వ అధికారుల సూచనలు అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.

నేలటూరులో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని నేలటూరిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఆంజనేయ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ సభ పెట్టి ప్రస్తుతం పండిస్తున్న వరి మొక్కజొన్న యొక్క పంటల యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. వరి మొక్కజొన్న పంటలలో ఎరువులు, నీటి, కలుపు సస్యరక్షణ యాజమాన్యం పద్ధతులు గురించి వివరించారు. అనంతరం మొక్కజొన్న వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి కత్తెర పురుగు నివారణకై ఇమామెక్టిన్ బెంజోయేట్ పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డి ఎం, ఎన్జీవోస్ ఆర్గనైజర్ నాగలక్ష్మి మరియు ఎఫ్‌పిఓసిఓ సురేష్ ఏఈఓ వినోద్ పాల్గొన్నారు.

గొట్లపాలెంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర:- మనుబోలు: మనుబోలు మండలం గొట్లపాలెం గిరిజన కాలనీలో తల్లులకు బాల్య వివాహాల టీనేజ్ ప్రెగ్నెన్సీ పై అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ వెంకటాచలం ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు రాకముందే వివాహాలు చేస్తే అనారోగ్యం కలిగే బిడ్డలు పుట్టే అవకాశం ఉందని తెలిపారు. బాలికలకు బాల్య వివాహాలు వ్యక్తిగత పరిశుభ్రత తదితర విషయాలు గురించి ఐసిడిఎస్ మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మమ్మ వివరించారు. మగ పిల్లలతో దీటుగా ఆడపిల్లలు చదువుకోవాలని సూచించారు. బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుల్తాన్, మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ రమణమ్మ, అంగన్వాడి కార్యకర్త వసుంధర,ఏఎన్ఎం కనకదుర్గ ,పద్మావతి, అయిషా, ఝాన్సీ, బాలికల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

అమావాస్యకు జనసేన నాయకులు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: తై అమావాస్య సందర్భంగా రాంనగర్‌లోని వైద్య వీరరాఘవ దేవాలయంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత బలిపీఠానికి ఉప్పు, మిరియాలు సమర్పించి, వేమలశెట్టి బావిలో బెల్లపు ఉండలు సమర్పించి వైద్య వీర రాఘవ స్వామికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో గల అరుదైన రెండు వైద్య వీర రాఘవ దేవాలయాలు ఉన్నాయని తెలిపారు. నెల్లూరు రూరల్ రామ్ నగర్ ప్రాంతంలో ఒకటని తెలిపారు. ఇక్కడ స్వామి దర్శనంతో దీర్ఘకాలిక రోగాల భారీ నుంచి ఉపశమనం కలిగి, సుఖ సంతోషాలతో భక్తుల వర్ధిల్లుతారని నమ్మకం అన్నారు. త్రై అమావాస్య పూజల్లో పాల్గొని స్వామిని దర్శించుకుంటే పుణ్యం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయని అన్నారు. ఎంతో ప్రతిష్ట గల ఈ తిరునాళ్ళకు గత ఐదు సంవత్సరాలుగా ప్రత్యేక పూజల్లో తాము పాల్గొంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, శ్రీనాథ్, 37 వ డివిజన్ జనసేన నాయకులు షానవాజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, జనసైనికులు పవన్, జనార్దన్, యాసిన్, అబీద్, ఫిరోజ్ పాల్గొన్నారు.

రహదారి భద్రత - జీవితానికి రక్ష

విశాలాంధ్ర-ముత్తుకూరు: దేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో (ఐపిపి) ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ బుధవారం నిర్వహించింది. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, సురక్షితమైన డ్రైవింగ్ అలవాట్ల ప్రాముఖ్యతను నొక్కిచెప్పడానికి , రోడ్ సేఫ్టీ మార్చ్‌ను నిర్వహించింది. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం, రోడ్లపై బాధ్యతాయుత ప్రవర్తనను ప్రోత్సహించడం లక్ష్యంగా హెచ్ఎస్ఈ, సెక్యూరిటీ బృందాలు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాయి. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా రహదారి భద్రత - జీవితానికి రక్షఅనే థీమ్‌తో ఈ కార్యక్రమం జరిగింది.

రోడ్డు మార్చ్ కీలక భద్రతా సందేశాలు

అతివేగాన్ని నివారించడం, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్లను ఉపయోగించడం లేదా సహ ప్రయాణీకులతో సంభాషణల్లో పాల్గొనడం వంటి పరధ్యానాలను తగ్గించడం,మద్యం సేవించి లేదా అలసటతో డ్రైవింగ్ చేయకుండా ఉండటం ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ మెయింటెనెన్స్ హెడ్, డిపార్ట్‌మెంట్ హెడ్లు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ హెడ్ సునీల్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌లో మేము మా ఉద్యోగులు కాంట్రాక్టర్లు, సమాజం యొక్క భద్రత శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తున్నాము. ఈ రహదారి భద్రత మార్చ్ అందుకు ఒక నిదర్శనం. బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించడానికి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఇది తోడ్పడుతుందిఅని పేర్కొన్నారు.

సైదాపురం రెవిన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి

- యానాదుల సంక్షేమ సంఘం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: క్వార్జ్ యాజమాన్యంతో కుమ్మక్కై గిరిజనులను ఇబ్బందులు పెడతారా? గిరిజన యానాది కులస్తుడు యాటగిరి శివయ్య ఆత్మహత్య ప్రయత్నానికి కారణమైన సైదాపురం ఎమ్మార్వో తో పాటు కమ్మవారి పల్లికి చెందిన వీఆర్వో ను వెంటనే సస్పెండ్ చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరు పెంచలయ్య డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్లో చికిత్స పొందుతున్న గిరిజనుడు యాటగిరి శివయ్యను యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సైదాపురం మండలం కమ్మవారిపల్లికి చెందిన యాటగిరి శివయ్య కుటుంబ సభ్యులు గత 16 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ నిమ్మ చెట్లు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. మైనింగ్ అధికారులతో కుమ్మక్కై స్థానిక తహసిల్దారు వీఆర్వోలు గ్రామంలో సాగుచేసుకుంటున్న పలువురిని వదిలేసి కేవలం గిరిజన కుటుంబాన్ని రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. యాటగిరి శివయ్య తల్లి రమణమ్మ మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మానికల మురళి, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష నాయకులు తిరువీధి సతీష్ చంద్ర, నాగమణి పొట్టేళ్ల నాగరాజు, శేషయ్య నేతలు పాల్గొన్నారు

పరిపాలనలో టిడిపి, జనసేన విఫలం

-మాజీ ఎంపీ చింతా మోహన్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనలో వైఫల్యం చెందిందని, మాజీ ఎంపీ చింతా మోహన్ విమర్శించారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యవసర సరుకుల ధరలు సామాన్యులకు అందని రీతిలో ఆకాశాన్ని అంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులు అల్లాడుతున్నారని అన్నారు. ప్రాంతీయ పార్టీలైన టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వంలతో పాటు, బిజెపి వైఫల్యం చెందిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని విమర్శించారు. రాష్ట్రంలో, దేశంలో తమ కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యమని, నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు పారదర్శకంగా విధులు నిర్వహించాలి :సోమిరెడ్డి

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు సచివాలయ ఉద్యోగులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు. మండల కేంద్రమైన మనుబోలు సిపిఆర్ కళ్యాణమండపంలో బుధవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆధ్వర్యంలోప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం చేపట్టారు.తాహసిల్దార్ సిహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో జలజాక్షి సమక్షంలో ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎమ్మెల్యే స్వయంగా అర్జీలు తీసుకుని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 100కు పైగా సచివాలయ ఉద్యోగులు ఉన్నారని కనీసం గిరిజనులకు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు లేవని ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఫిబ్రవరి 15వ తేదీ లోగా ఆయా గ్రామాల్లో సచివాలయ సిబ్బంది ప్రత్యేక క్యాంపు నిర్వహించి ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత వైసిపి ప్రభుత్వంలో మంత్రి అనుచరులు రికార్డులు తారు మారు చేయడంతో అధికంగా భూ సమస్యలపై అర్జీలు వస్తున్నాయని అన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగి కలిసికట్టుగా విధులు నిర్వహించి సమస్యలు లేని సర్వేపల్లిగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారం చేయలేనప్పుడు ఒక్కో సచివాలయానికి 11 మంది సిబ్బంది ఎందుకని ప్రశ్నించారు. ఫిబ్రవరి నెలాఖరు లోపు 5 మండలాల్లో సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని హెచ్చరించారు. ముందుగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.బాలికల హై స్కూల్ హెచ్ఎం వసంతకుమారి ఆధ్వర్యంలో ఆ పాఠశాల విద్యార్థులు ప్రత్యేక నృత్యాలు ఎమ్మెల్యే తిలకించారు. ఓ బాలిక వేసిన భరత నాట్యం ఆకట్టుకున్నాయి. బాలికల డాన్స్‌కు మిర్చి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వారికి శాలువాలు కప్పి చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, బొమ్మి సురేంద్ర, కనుపూరు కాలువ ప్రాజెక్ట్ చైర్మన్ వద్దినేని మస్తాన్ నాయుడు, జనసేన పార్టీ సర్వేపల్లి ఇంచార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు, మాజీ ఎంపీపీ చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి. మాజీ సొసైటీ ప్రెసిడెంట్ ముంగర విజయభాస్కర్ రెడ్డి మనుబోలు నీటి సంఘం అధ్యక్షులు పచ్చిపాలరామిరెడ్డి, టిడిపి నేతలు తిక్కవరపు శ్రీధర్ రెడ్డి.మానుగుంట సుధాకర్ రెడ్డి. సూరిశెట్టి నాగేశ్వరరావు, అల్లా రెడ్డి రవీంద్ర రెడ్డి, వాసిరెడ్డి రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్. కరియావుల మధు నాయుడు. కిష్టమ నాయుడు,కరియావు మురళి నాయుడు. ఎల్ ఎన్ పురం సర్పంచ్ కడియాల సునీల్.కలికి రమేష్ రెడ్డి.సాని వెంకటరమణయ్య, చల్లగిరి ప్రసాద్.రావుల అంకయ్య. ఏలూరు కోదండరామిరెడ్డి. వెందోటి భాస్కర్ రెడ్డి. పూండ్ల రామ్మోహన్ రెడ్డి. అమీర్ భాష. నూనే లక్ష్మయ్య, సుధీరు, రఘురామ నాయుడు,కసిరెడ్డి సునీల్ రెడ్డి. ఎంట్రపల్లి మహేంద్రట చిన్నఊమల్లికార్జున్ రెడ్డి.శానంపూడి సురేందర్ రెడ్డి. రామిరెడ్డి.వెడి చర్ల వెంకటరమణారెడ్డి, చల్ల గిరి చిట్టిబాబు, చెన్నూరు సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ బకాసురుల చేతిలో ప్రభుత్వ భూములు

ఫోర్జరీ పట్టాలు పాస్ పుస్తకాలతో అమ్మకాలు

హైవే రోడ్డు నిర్మాణంతో భూముల ధరలకు రెక్కలు

విశాలాంధ్ర-ఉదయగిరి: ఉదయగిరి మండలం కొండాయపాలెం మజారా కింద వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయి వీటిలో వందల ఎకరాల భూములను స్థానికులు స్థానికేతరులు పేర్లతో బినామీ పట్టాలు సృష్టించి ఫోర్జరీ నకిలీ పట్టాలతో పాస్ పుస్తకాలతో భూపకాసురులు హల్ చల్ చేస్తున్నారు. భూ అక్రమ దారులు రాత్రి పగలు తేడా లేకుండా ప్రభుత్వ భూములు చదును చేసి ముళ్లకంచెలు ఏర్పాటు చేయడం జామాయిల్ మొక్కలు నాటుతున్నారు మండల రెవెన్యూ అధికారులపై ప్రజా సంఘ నాయకులు స్థానికులు నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి మండలంలో హైవే నిర్మాణ పనులు చేపట్టడంతో ప్రభుత్వ భూములకు రెక్కలు రావడంతో ఒక్కసారిగా వారు ప్రభుత్వ భూమి ఎక్కడ దొరికిన వెంటనే బాగా వేస్తూ చదును చేస్తూ ఫోర్జరీ నకిలీ డాక్యుమెంట్లతో స్థానిక రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ దౌర్జన్యంగా పనులు చేపట్టడంపై రెవెన్యూ అధికారులు మౌన వహించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే వందల ఎకరాలు అమ్మకాలు జరిగి చదును చేస్తున్న దంపై రెవిన్యూ అధికారులు కళ్ళు తెరవకపోవడం చర్చనీయాంశంగా మారింది ఒక్క ఎకరం 25 లక్షలు చొప్పున చేతులు మారుతున్నాయన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. సర్వే నెంబర్ 635/1,2,3,4,7, 956 /1,2, 957 /1,2,3, 958/1,2,3, 961/1,965/3, 970/1, 971 /1,2,3, 1039/3,1054 /1, 1069 తో పాటు అనేక సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూములను బినామీ పట్టాలు సృష్టించి అమ్మకాలు జరిపారు ఇవేకాక వందల ఎకరాల ప్రభుత్వ భూములకు బినామీ పట్టాలు సృష్టించినట్లు సమాచారం కొనుగోలు చేసిన వ్యక్తులు కొందరు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. నెల్లూరు జిల్లాను కేంద్రంగా చేసుకొని కొండాయపాలెం మజారా ప్రభుత్వ భూములకు సంబంధించి గత కొన్నే ఏండ్ల క్రితం నెల్లూరులో రిజిస్ట్రేషన్ జరిగినట్లు సమాచారం ఈ తతంగంలో భారీ స్థాయి ముడుపులు అందినట్లు ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ నాయకులు ఉద్యోగులు వ్యాపారులు లక్షలాది రూపాయలతో కొనుగోలు చేసిన భూముల చుట్టూ ముళ్ళ కంచె ఏర్పాటుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. గత కొన్ని ఏండ్లుగా ఆ భూముల్లో పనులు నిరాటకంగా కొనసాగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి కొండాయపాలెం మజారా భూములపై సమగ్ర విచారణ జరిపితే తప్ప వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు కోరుతున్నారు.

ఫస్ట్ సోర్స్ కంపెనీకి

ఎమ్మెస్సార్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-దగదర్తి : కో-ఆపరేటివ్ కాలనీలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫస్ట్ సోర్స్ కంపెనీ క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో 13 మంది ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. కళాశాల కరెస్పాండెంట్ గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, ప్రిన్సిపాల్ ఉమ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ కళాశాలలో ఫస్ట్ సోర్స్ కంపెనీ నిర్వహించిన ఎంపికలకు 40 మంది విద్యార్థులు హాజరు కాగా, వివిధ పరీక్షలు నిర్వహించిన అనంతరం 13 మంది ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థులు ఎంపిక కావటం జరిగిందని తెలిపారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.3 లక్షలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ఆర్ సుమిత్, అనిల్ కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సాగరంలో విద్యుత్ సబ్ స్టేషన్ తనిఖీ

విశాలాంధ్ర- అనంతసాగరం: అనంతసాగరం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ను ఆత్మకూరు విద్యుత్ శాఖ డిఈ ఐ శ్రీనివాసులు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ లోని విద్యుత్ బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత విద్యుత్ రికార్డులను, విద్యుత్ యూనిట్ల వాడకాన్ని క్షుణ్ణంగా చూశారు. లోవోల్టేజ్ సమస్య తలెత్తకుండా, విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేటట్లు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక విద్యుత్ శాఖ ఏఈ మురళిని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యుత్ శాఖ లైన్మెన్లు ఆపరేటర్లు పాల్గొన్నారు.